# శెనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగు దినపత్రిక | సంపుటి :02 | సంచిక : 106 | శనివారం 29 మార్చి2025 | పేజీలు: 08 | వెల రూ.5

PUBLISHED FROM : KARIMNAGAR : CIRCULATED TO : ADILABAD, WARANGAL, NIZAMABAD, WARANGAL,HYDERABAD,KHAMAM, NALGONDA, MAHBUBNAGAR,MEDAK, RANGAREDDY



## రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్న వారికి
శెనార్తి మీడియా
ఆహ్వానం పలుకుతుంది
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేసేందుకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లలో సంప్రదించగలరు.

PRESS

97051 46268 77805 51339
98491 98098




## కొత్త బండి 2 హెల్మెట్లు

బండి కొనేప్పుడే అంటగట్టే ఆలోచన

02



## బెట్టింగ్ యాప్స్ నిర్మూలనకు సజ్జనార్‌కు కీలక బాధ్యతలు

02



## మయన్మార్, థాయిలాండ్‌లో
# భూకంపం

- రిక్టర్ స్కేల్‌పై 7.7గా నమోదు
- 300కు పైగా గాయపడ్డారని సమాచారం
- చైనాలోనూ పలు భవనాలు నేలమట్టం
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- బ్యాంకాక్ పర్యటనలో ఎమ్మెల్యే మక్కన్ సింగ్
- భూకంపం నుంచి బయటపడ్డట్లు సమాచారం
- భూకంపాలపై ప్రధాని మోదీ ఆరా
- మయన్మార్, థాయిలాండ్ దేశాలకు బాసట

మయన్మార్, థాయిలాండ్ దేశాలు శుక్రవారం భారీ భూకంపం తాకిడికి విలవిలలాడాయి. రిక్టర్ స్కేల్‌పై భూకంపం తీవ్రత 7.7గా నమోదైంది. భూకంపం ధాటికి మయన్మార్‌లో 167 మంది మరణించారు. 300 మందికిపైగా గాయపడ్డారు. భారీ భవనాలు నేలమట్టం కాగా, శిథిలాల కింద వందలాది మంది చిక్కుకున్నట్లు వార్త కథనాలు వెలువడతున్నాయి. జనం వీధుల్లో, రోడ్లపైనే బిక్కుబిక్కుమంటూ గడుపున్నారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్‌లో నిర్మాణంలో ఉన్న ఒక ఎత్తైన భవనం కుప్పకూలినప్పుడు కనీసం ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందగా, 90 మంది శిథిలాల కింద చిక్కుకున్నట్లు ఆ దేశ ప్రభుత్వం ప్రకటించింది.

2



## అమీన్‌పూర్‌లో
# తీవ్ర విషాదం

**ఒకే ఇంట్లో ముగ్గురు చిన్నారుల అనుమానాస్పద మృతి**

**తల్లి పరిస్థితి విషమం**

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ**

**శెనార్తి మీడియా, సంగారెడ్డి, మార్చి 28 :**
సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. అనుమానాస్పద రీతిలో ఒకే ఇంట్లో ముగ్గురు చిన్నారులు మృతిచెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. కాగా తల్లి తీవ్రమైన కడుపు నొప్పితో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది. స్థానిక సీఐ నరేశ్ కథనం ప్రకారం అమీన్‌పూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో చెన్నయ్య, ఆయన భార్య రాజితలు నివాసం ఉంటున్నారు. వారికి సాయికృష్ణ (12), మధుప్రియ (10), గౌతమ్ (8)అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. చెన్నయ్య పొట్టకూటి కోసం వాటర్ ట్యాంకర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి 9 గంటల సమయంలో భార్యాభర్తలతో పాటు 3 పిల్లలు ఇంట్లోనే భోజనం చేశారు. చెన్నయ్య అన్నం, పప్పు తిన్నాడు. భార్య, ముగ్గురు పిల్లలు పెరుగు అన్నం తిన్నారు. భోజనం చేసిన తర్వాత చెన్నయ్య ట్యాంకర్ నడిపేందుకు చందానగర్ వెళ్లాడు. రాత్రి 11 గంటల ప్రాంతంలో తిరిగి ఇంటికి చేరుకున్నాడు. రాజిత తలుపులు తెరవగా ఆ సమయంలో పిల్లలు నిద్రపోతున్నారు. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో రాజితకు తీవ్రమైన కడుపునొప్పి రావడం మిగతా 2వ పేజీలో..

## టన్నెల్‌లో మరో మృతదేహం గుర్తింపు

- రెండు బాడీలు తీసేందుకు రెస్క్యూ బృందాలు
- బురద, సున్నం మట్టితో ఇబ్బందులు




**శెనార్తి మీడియా, నాగర్ కర్నూల్, మార్చి 28 :**
ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు సొరంగంలో కూలిన మట్టిలో చిక్కుకుపోయి నేటికీ ఐదు వారాలు గడిచిపోయింది. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్, క్యాడవార్ డాగ్స్ వంటి రెస్క్యూ టీంలు దాదాపు 600 మంది.. మూడు స్విఫ్ట్‌ల్లో నిరంతరాయంగా సహాయక చర్యలు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతుంది. సొరంగంలో కార్మికులపై కూలిన మట్టిని తొలగించేందుకు
మిగతా 2వ పేజీలో..



## మరో పరువు హత్య

- కూతురిని ప్రేమించాడని యువకుడి హత్య
- గొడ్డలితో కిరాతకంగా నరికి చంపిన యువతి తండ్రి
- పుట్టినరోజు నాడే మృతి..
- పెద్దపల్లి జిల్లాలో విషాదం

2



## ప్రభుత్వ పథకానికి రేషన్ కార్డు కొర్రీలు

- తెల్ల కార్డు లేక పథకాలు అందని వైనం
- గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి
- ఉగాదికి సన్న బియ్యం పంపిణీకి ప్రభుత్వం సిద్ధం
- రాజీవ్ యువ వికాసం అప్లై చేసుకోవడంలోనూ ఇబ్బందులు
- ముందుగా రేషన్ కార్డులు మంజూరు చేయాలని లబ్ధిదారుల డిమాండ్

**శెనార్తి మీడియా, కరీంనగర్ బ్యూరో:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చి ప్రజలను నట్టేట ముంచుతోంది. అదిగో ఆ పథకం.. ఇదిగో ఈ స్కీం అంటూ ప్రజలకు ఆశ చూపుతూ కాలయాపన చేస్తుంది. ప్రజాపాలన దరఖాస్తులు అంటూ.. అభయహస్తం అప్లికేషన్లు అంటూ.. కాలం వెల్లబుచ్చుతుంది. అరచేతిలో వైకుంఠం చూపిస్తూ ప్రజలకు పథకాలను అందని ద్రాక్షలా మిగుల్చుతుంది. ప్రతి పథకానికి రేషన్ లింక్ చేయడంతో రేషన్ కార్డు లేని లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలు తమకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అమలు చేసిన గృహజ్యోతి పథకం నుంచి ఇటీవల ప్రకటించిన రాజీవ్ యువ వికాసం వరకు ఇదే తంతు కొనసాగుతుంది. మిగతా 2వ పేజీలో..

## అర్హులందరికీ కార్డులు,
# సన్నబియ్యం

- త్వరలోనే ఉప్పు, పప్పు, ఇతర సరుకులు కూడా..
- ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటున్నాం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి

అర్హులందరికీ రేషన్ కార్డులతో పాటు, సన్నబియ్యం ఇస్తామన్న వాగ్దానానికి కట్టుబడి ఉన్నామని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆ దిశగా అడుగులు వేశామని అన్నారు. త్వరలోనే పప్పు, ఉప్పు లాంటి ఇతర సరుకులు ఇస్తామని అన్నారు.



2

## హోదా ఇవ్వలేం

- తెలంగాణకు కేంద్రం షాక్
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హోదా ప్రతిపాదన తిరస్కరణ
- ఏపీతో వివాదం నేపథ్యంలో పరిగణనలోకి తీసుకోలేమని వెల్లడి

2





## జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్
# నమోదుకు నో

- పిటిషన్ తిరస్కరించిన సుప్రీం

2

**శెనార్తి మీడియా, న్యూఢల్లీ, మార్చి 28 :**
జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ వ్యహహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ